# - సుమ -

★

రచన : శ్రీ బంగారి అనసూయదేవి.



అప్పుడే ఆఫీసులో అడుగిడిన సంగమేశ్వరరావు ఒక సారి చుట్టూర పరికించి చూచాడు. కుడివైపు రూంలో ఆఫీసర్, ఎడమగదిలో పి. ఏ. గారు కాబోలు ముందుకు వెళ్ళాడు. హాలులో ఎదురుగా మేనేజరు గారు కూర్చున్నారు. ప్రక్క సీట్లలో ఆడిటర్స్ మరియు చివరన లేడి టైపిస్ట్ యున్నారు. అటెండర్ వచ్చి "అయ్యగారు పిలుస్తున్నారు సార్!" అని చెప్పి వెళ్ళాడు. మిస్టర్ రావు ఆఫీసర్ వద్దకు వెళ్ళి అటెన్షన్ పొజిషన్‌లో నుంచున్నాడు.

గుడ్ మార్నింగ్ సార్! అని విష్ చేశాడు.

మార్నింగ్! బి, సిటెడ్.

థ్యాంక్స్! సార్,

మీ పేరు?

పూర్తి పేరు చిలకలపూడి సంగమేశ్వరరావు.

కాని అందరు నన్ను సి. యస్. రావు, అని

అంటూరు సార్!

చూడు మిస్టర్ రావు! నీవు క్రొత్తగా అపాయింట్ అయిన వ్యక్తివి. శ్రద్ధగా, తెలివిగా మరియు అణకువగా పని చేయాలి,

అలా చేస్తే ముందు ముందు మంచి ప్రాస్పెక్టస్ యుంటుంది. ఇందులో నా సహకారం ఎల్లవేళలా యుండగలదు.

కావున, నీవు సీనియర్ హెడ్ క్లర్క్ మిస్టర్ ఎల్లయ్యవద్ద ఒక కొన్నిరోజులు ట్రెయినింగ్ చెయ్. వెల్! యు కెన్ గో! అని పంతులుగారు పాఠం అప్ప చెప్పినట్లు విశదీకరించాడు.

పాపం రావు విద్యార్థివలె అతి వినయంగా గ్రుడ్లు అప్పగించి అన్నిటికీ ఊ కొడుతూ, మెల్లిగా అచటి నుండి నిష్క్రమించాడు.

హాలులోకి వెళ్ళి మిస్టర్ ఎల్లయ్య H.C. ని దర్శించటానికి ఆట్టే కాలం పట్టలేదు. ఎల్లయ్యగారు ఆఫీసు వారిని అందరిని పరిచయం గావించాడు. లేడి టైపిస్ట్ 'సుమ' ను చూపించే సరికి ఆమె సిగ్గు చెంది ప్రతి నమస్కారము చేసింది, షేక్ హాండ్ అందరిలా ఇవ్వక.

• • •

రావు వచ్చి అప్పుడే వారం రోజులు అయ్యింది. అందరిని ఆకర్షించాడు. కాని పాపం C.S. రావు స్వంత విషయాలలో చాలా భయస్థుడు. చిన్ననాటి స్నేహి

తుడు సుబ్బారావు ఒరేయ్! వెధవాయి, ఆఫీసులో ఆడ వాళ్ళ మూకలో అల్లరి బుల్లోడు కాదు సుమా! జాగ్రత్తగా మసులుకో! ఎవరైనా అడిగితే పెళ్ళి అయింది ముగ్గురు ఆడ పిల్లల తండ్రిని అని చెప్పరా బాబూ! ఎలా ఏగుతావో? బుజ్జి నాయినా! అని ఉరడించాడు.

ఇప్పకి ఆ చిలక పలుకులను బ్రదంగా ఉంచుకున్నాడు సంగమేశ్వరరావు.

మిస్టర్ C.S. రావు ఆఫీసు వారిని మరియు ఆఫీసర్‌ను కూడా ఆకర్షించాడు. బాస్ మన్ననలను పొందాడు. శ్రద్ధగా పనులను టకటక మని చేయసాగాడు. ఆఫీసర్ రావుకు అప్పుడప్పుడు అభినందనలు తెలుపుచూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వచ్చాడు. తలలో నాలుకగా మెదలసాగాడు. తోటివారి సహకారం కూడా సాధించాడు.

చమత్కార మాటలతో చనువుగా, ఉల్లాసంగా, మాటలాడుతూ కాలగమనాన్ని తృటిలో యుగమొక క్షణంలా జరిగేలా మసులుకో సాగాడు.

* * *

రావు సీటు సుమ ప్రక్కనే యుండడం అదృష్టమని అందరూ భావించారు. కాని ఇది రావుకు మాత్రం సుసేమిరా గిట్టదు. టైపు చేస్తూ సుమ అప్పుడప్పుడు చిలకల కూడిని ఓరకంటితో తిలకిస్తూ యుండిపోయేది. అది గమనించక రావు ఫైళ్ళలో బొ్రిగలో పడిపోయేవాడు. అతను మంచి అందగాడు. స్ఫురద్రూపి, చక్కని అవయవ సౌష్టవం, పొడుగరి, సైడు పోజ్ లో చూస్తే "సినిమా రామారావు" లా యుంటాడు. తడవ కొక సారి అతని అందాన్ని హృదయ దర్పణంలో తిలకించి పులకిత అవుతుంది సుమ.

* * *

ఆరోజు ఆదివారం. అకస్మాత్తుగా, సుమ రావ్ రూంకు అనుకోకుండా వచ్చింది.

ఏమండీ! రావుగారూ! ఏంచేస్తున్నారూ! ఆతృతంగా అడిగేసింది.


"స్నానం చేస్తూ యున్నాను! అలా కూర్చోండి" బిగ్గరగా యని కొద్ది సేపట్లో స్నానం ముగించి, ముందరి గదిలోకి వచ్చాడు మన హీరో.

అక్కయ్యను ఇంకా తీసుక రాలేదా! ప్రశ్నార్థ


V.S.G

PISTON PUMP

SOLVE YOUR
WATER PROBLEM
WITH
"VSG"
Motor Pumps



Manufacturers of :--
★ SINGLE PHASE MOTORS
★ DOMESTIC PUMPS
★ PISTON TYPE PUMPS
AND
RAILWAY COMPONENTS




For Particulars :-
Phone: 33798

V. S. G. ENGINEERING INDUSTRIES
Krishnarayapuram Road,
Ganapathy, Coimbatore - 641 006.

# There is Joy Where there is!!

HIGH PRESSURE WATER SYSTEM



Sugijo

DEEP WELL PUMP SETS

# JOTHI

## Engineering Works

**Industrial Estate**

**MADURAI-625 007.**

--ATHMAS


కంగా అడిగింది సుమ. రావుగుండె గుభేలు మంది.

కాదండి! మా శ్రీమతిని ఇంకా తీసుక రాలేదు. మంచి వసతిగల ఇల్లు దొరకక ఏం చేస్తాం లెండి! ఏదో కాల క్షేపం జరగాలిగా!

అలా ఇబ్బంది పడకపోతే, అక్కయ్యగారిని తెచ్చు కోలేం?

అచట మా అక్కయ్య తన పిల్లలను, ఇల్లును వదిలి రాలేదు సుమండీ, సుమ గారు!

ఐతే! మీరు ఎట్లు త్రికోణం పాటించలేదా?

పాపం సి. యస్. రావు కందగడ్డలా ఐపోయాడు.

టాపిక్ మార్చి, రావుగారు! ఇవ్వాళ హాలిడే కదూ! పిక్చర్ ప్రోగ్రామ్ ఏదైనా వేశారా!

అబ్బే లేదండీ! నాకు సినిమాలు చూడడం అంటేనే బోరు, చిన్నప్పుడు మా స్నేహితడొకడు ఒరేయ్! పిచ్చి సున్నాసి! సినిమాలు చూస్తే చెడిపోతావురా! అని అనేవాడు అందుకని చూడడం చాలా రోజులనుండీ మానేశానండీ అని ముక్తసరిగా ముగించాడు.

సర్లెండి! సాయంత్రం అలా పార్కుకైనా షికారుకు వస్తారా? మీ కొరకు వెయిట్ చేస్తా! తప్పకరండీ! మరచిపోయేరు అభ్యర్థనంగా అంది సుమ.

అలాగే, వస్తాలెండి! అని జవాబిచ్చాడు సంగమేశ్వరరావు.

* * *

రోజులు దొర్లిపోతున్నవి. కాలచక్రం గబాగబా తిరుగుచున్నది. మన హీరో వచ్చి మూడు నెలలు గడిచిపోయినవి. Mr. రావు ఆఫీసర్కు పి.ఎ. గా రూపొందాడు. ఎవరికైనా ఏదైనా డౌట్ వస్తే ముందు రావు గారిని కన్సల్టు చేశాక బాస్ దగ్గరకు వెళ్ళతారు. మంచి Expert అయ్యాడు. బాస్ రావును అడగందే కేసు Further proceed కాదు.

* * *

ఆఫీసులో ఓరోజు సంగమేశ్వరరావుకు ఉత్తరం వచ్చింది. ఆనాడు తలనొప్పి ఉందని ఆఫీసుకు సెలవు పెట్టాడు. పైన అర్జెంట్ వ్రాసి యుంది. ఆఫీసుకు వచ్చాక అతని స్నేహితులలో ఒకరైన గోపి ఉత్తరం ఆతృతతో విప్పి చూచాడు. అందులో రావుకు ఫలానా రోజు పెళ్ళి చూపులు. సెలవుపెట్టి తొందరగా రావున్సిక

దని తల్లిదండ్రుల ఎనలేని కోరిక. రావు రహస్యం బయట పడింది. చివరికి నాతో కూడా అబద్ధ మాడాడు, కేటు వెధవ యని మనసులో అనుకున్నాడు గోపి. ఈ చల్లని వార్త కాస్త ఆఫీసంతా ప్రాకింది. అందరికి విదితమైంది. రావు బ్రహ్మచారి అని మిస్ సుమకు కూడా తెలియడంలో అతిశయోక్తి లేదు. మొత్తానికి ఆఫీస్ స్టాఫ్ రావు నుండి స్ట్రాంగ్ పార్టీ ఇవ్వందే వదలడం (రావును) అసంభవమని ఏకగ్రీవంగా ఆమోదించారు.

• • •

మరునాడు సుమ రావు రూంకు వెళ్ళింది. అతను అమితాశ్చర్య చకితుడయ్యాడు.

రావుగారు! మీకు పెళ్ళికాలేదని నాతో ఎందుకు బుకాయించారండీ! నిలదీసి అడిగింది సుమ. తన రహస్యం ఎలా తెలిసిందని రావు దిగ్భ్రమ చెందాడు.

అలా అంటారేంటండీ! నీళ్ళు మింగాడు రావు.

పదే పదే బుకాయించకండీ మిస్టర్ రావు!

మీ ఇంటినుండి యుత్తరం వచ్చింది. పెళ్ళి చూపులట, సమాధానం యిచ్చింది సుమ. రావు తెల్లబోయాడు. అందరికి తెలిసి పోయిందని చింతా క్రాంతుడయ్యాడు రావు. ఏం చేస్తాడు పాపం!

లేని ఉత్సాహం తెచ్చిపెడుతూ కాఫీ తీసుకుంటారా? అని రావే మళ్ళీ ఉపోద్ఘాతంలోకి దిగాడు.

వద్దులెండి! ఆ! అన్నట్టు! మీ ఆరోగ్యము ఎలా ఉందండీ? నిన్న ఆఫీసుకు సెలవు పెట్టారుగా!

తలనొప్పి లెండి! కొద్దిగా తగ్గింది అని అన్నాడు.

సుమగారు! నన్ను మా **House Ouners** ఇల్లు ఖాళి చేయమని **Reminders** ఇస్తున్నారు. ఏం చేయాలో ఎటు పాలుపోవడం లేదు. ఇల్లు దొరకడం అతి కష్టంగా యుంది అని తన గోడును వివరించుకున్నాడు రావు.

మిస్టర్ రావూ! ప్రయత్నం చేద్దాంలెండి ఆఫీసుకు టైం అవుతోంది నే వెళుతున్నాను. మీరు వస్తారా? రావును ప్రశ్నించింది.

వస్తున్నాను' మీరు ముందు వెళ్ళండి ముక్తసరిగా ముగించాడు రావు.

• • •

సుమ రావు ఇద్దరు రూమ్ కొరకు వెతికారు, పెళ్ళైన జంటలుకాని, పిల్లలుకలవారికే పరిమితమన్నారు కాని బ్యాచలర్స్‌కు ఇవ్వమని ఖచ్చితంగా ఖండించారు. అందుచేత సుమకు రూమ్ దొరకడం కష్టంగానే యుంది. సుమ ఆఫీసులో ఒక గదిలో టెంపరరీ అకామిడేషన్ ఏర్పరచుకొని యుండెడిది. సుమ ఒక నిర్ణయాని కొచ్చింది. అదేమిటంటే రావు సుమ కలసి అద్దెకు తీసుకోవడం. మరియు ఇద్దరు కలిసి భార్య భర్తలుగా నటించాలి. అదెలా సాధ్యం? రావు అతికష్టంపై ఒప్పుకున్నాడు.

మంచి ముహూర్తన క్రొత్తరూమ్‌లోకి మకాం పెట్టారు ఆ నవదంపతులు (రూమ్ దంపతులు). ఆ ఇంటివారు రాఘవేంద్రరావు, లక్ష్మమ్మ చాలా మంచివారు. వారికి సంతానం శూన్యం. సుమ, రావుల జంటను చూసి మురిసి పోయేవారు. కన్న బిడ్డలవలె చూసుకొనెడి వారు సుమ పిన్నీ! పిన్నీ! అని ఎంతో చనువుగా కబుర్లు చెప్పేది. క్రొత్త దంపతులు దాంపత్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా యున్నదని సంతోషానుభూతులు వ్యక్తం చేశారు. కాని వారికొక అనుమానం కొద్ది రోజుల నుండి. అడిగి తేల్చుకోవల్సిందని నిర్ణయించుకున్నారు ఆ ఇంటి దంపతులు.

ఒకనాడు అమ్మాయి! నేనొక మాట అడుగుతానమ్మా! ఏమి అనుకోవద్దూ? నసుగుతూ అంది లక్ష్మమ్మా.

సుమ ఆశ్చర్యముతో అడగండి పిన్నిగారూ! అంది నేను చాలా రోజులుండి చూస్తు యున్నాను. మా ఇంటికొచ్చిన రోజునుండి మీరిద్దరూ కల్సి ఒకరోజైనా రూమ్‌లో పడుకోలేదు కారణమేమిటో తెలియడంలేదు, సందేహిస్తూ అడిగింది ఇంటామె.

చూడండీ! పిన్నీ! ఇది మా స్వంత విషయం కాని మీ యొక్క ఆదరాభిమానాలు ఆప్యాయత ప్రేమ, తల్లిదండ్రులను మరపింపజేస్తున్నాయి కాబట్టి చెబుతున్నాను. మాకు ఒక వ్రతం యున్నది ఒక సంవత్సర పాటు కఠిన బ్రహ్మచర్య పాటించ వలెనని నియమము మా శ్రీవారికి వారి ఇంటి గురువు చెప్పారట అందుచేత దానిని విస్మరించలేదు అని విపులంగా చెప్పింది సుమ. అలాగా! అని నిట్టూర్పు విడిచింది లక్ష్మమ్మ.

ఆఫీసంతా సుమరావుల ప్రేమకథలు అల్లిబిల్లిగా చెప్పుకోసాగారు అందరికి తెలిసిపోయింది ఇద్దరూ గాఢంగా ప్రేమించుకున్నారని ఎంత ఘాటు ప్రేమ యని బాస్‌కు కూడా తెల్సింది బాస్ రావును పిలిచి

మంథలించాడు అప్పటి నుండి రావు సుమతో చనువుగా తిరగడానికి మరియూ ముఖ్యంగా సుమ యున్న పోర్షన్‌లో ఉండడానికి నిరాకరించాడు.

కొద్ది రోజుల పిమ్మట రాఘవేంద్రరావు మరియు లక్ష్మమ్మ సుమ చెప్పిన గడువు తీరిపోయిందన్న ఉద్దేశ్యంతో పిల్లలులేని గడువు తీరిపోయిందన్న ఉద్దేశ్యంతో పిల్లలులేని కొరత తీర్చినట్లుగా భావించి వీరికి బి.సి. చేయడానికి మంచిరోజు నిర్ణయించారు, వారి నిర్ణయం సుమకు తెలిపింది మొదలు మొహమాట పడ్డా చివరికి ఎలాగో తప్పించుకోలేక పోయింది పర్యవసానం ఎలా అవుతుందో యని భయాందోళనతో సతమత అయింది సుమ.

అనుకున్న ఘడియ రానే వచ్చింది గుండె గుబగుబలాడింది పరిస్థితులు ఎలా పరిణమిస్తాయో యని తెంతేలు పడిపోయింది సుమ.

విషయమంతా వివరించి రావును ఈ ఒక్కరోజు తన పరువు కాపాడమని బ్రతిమిలాడింది పాపంరావుకు అర్థం కాక, అమాయకుని పోజుపెట్టి మంచులా ఐపోయాడు.


సాయంత్రం సుమ తాతగారు వచ్చారు సుమకు తల్లిదండ్రులు లేరు. తాతగారి పెంపకంలో అతి గారాబంగా పెరిగింది. చిన్నప్పటి నుండి మంచి చదువు చెప్పించి ఎంచక్కా సుమకు వరుణ్ణి చూసి పెళ్ళి చేసి బరువు బాధ్యతలు అంటగట్టాలని తాతగారైన శ్రీ రావుబహద్దూర్ గారి తపన. అందుచేత సుమకు తాతగారంటే అమితప్రేమ. పలుమార్లు పెళ్ళిచేసుకొమ్మని బ్రతిమిలాడాడు, ఉద్యోగం ఎందుకని వారించాడు. చివరికి ఒక ఉపాయం పన్నాడు.


(సశేషం)

★


# MOTORS SEI PUMPS

325 - 1978





- ★ Excellant Performance.
- ★ Low Current Consumption.
- ★ Long Life.

**OUR RANGE OF PRODUCTS**

- ★ Electric Motors, Single Phase 1/4 H.P. to 2 H.P. 3 Phase 1/2 H.P. to 20 H.P.
- ★ Centrifugal Pumps.
- ★ Domestic Pumps.
- ★ Monoblock Sets (3 H.P. to 10 H.P.)

**Manufacturers :-**

# Southern Engineering Industrials

442, Puliyakulam Road : : COIMBATORE - 641 037

**Branches :** 30, THAMBUCHETTY STREET, MADRAS - 600 001.
88, ARUNACHALA ASARI STREET, SALEM - 1.